వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- జిల్లాలో ఎక్సైజ్, పోలీసుల కార్డన్ సెర్చ్
- గుడుంబా స్థావరాలపై దాడులు
- 10 క్వింటాళ్ల బెల్లం స్వాధీనం, 11 మందిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్, జూన్ 1: జిల్లాలో ఎక్కడైనా గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మహబూబాబాద్‌ను గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గుడుంబా స్థావరాలపై ఉక్కుపాదం మోపుతూ నిరంతరం దాడులు చేయాలని ఆదేశించారు. శనివారం ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు మండలంలోని బోడగుట్టతండాలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఎస్పీ ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు. బోడగుట్టతండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 53 లీటర్ల గుడుంబా, 2,700 లీటర్ల పానకం, 10 క్వింటాళ్ల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. తండాకు చెందిన 11మంది భూక్యా అరుణ, బానోత్ విజయ, అజ్మీరా కమిలి, నునావత్ లలిత, ఎన్ సునీత, భూక్యా కవిత, బీ మల్సూర్, సంధ్య, చిల్కి, అజ్మీరా సత్తి, భూక్యా ఉమపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గుడుంబా జోలికి వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీయాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆగస్టు 31 నాటికి గుడుంబా రహిత జిల్లాగా మార్చాలని కోరారు. దాడుల్లో ట్రైనీ ఐపీఎస్ చేతన్, డీఎస్పీ తిరుపతి, సీఐ సరవయ్య, ఎస్సైలు దీపిక, గోపి, మౌలాన, నరేశ్, ఎక్సైజ్ అధికారులు చిరంజీవి, నాగేశ్వరరావు, భిక్షపతి, అశోక్ పాల్గొన్నారు.

సర్కారు దవాఖానల్లో మెరుగైన వైద్యసేవలు

- గర్భిణులు ప్రభుత్వ దవాఖానలో ప్రసవించేలా చూడాలి
- డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

ఉప్పలపాడులో రికార్డులను పరిశీలిస్తున్న అంబరీష

బయ్యారం, జూన్ 1: సర్కారు దవాఖానల్లో మెరుగైన వైద్యం, సకల సౌకర్యాలు కల్పిస్తున్నందున గర్భిణులకు అవగాహన కల్పించి ప్రభుత్వాస్పత్రిలో ప్రసవించేలా చూడాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష వైద్య సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని లక్ష్మీనర్సింహాపురం గ్రామానికి చెందిన ఓ బాలింత ఆరు నెలల క్రితం మహబూబాబాద్ ఏరియా దవాఖానలో మృతి చెందగా, ఆ విషయంపై శనివారం ఆయన విచారణ జరిపి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బయ్యారం పీహెచ్‌సీని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానల్లో సేవలను గర్భిణులు సద్వినియోగం చేసుకొనేలా చూడాలని కోరారు. అదేవిధంగా అన్ని జాతీయ వైద్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్‌టేడ్ చేయాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆయన వెంట సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, సీసీహెచ్‌వో కృష్ణార్జున, వైద్యాధికారి సాగర్ ఉన్నారు.

బాలింత మృతిపై విచారణ

ఇనుగుర్తి: ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అమీనాపురం సబ్‌సెంటర్‌కు చెందిన బాలింత రెంటాల అన్వేషిత 6నెలల క్రితం మహబూబాబాద్‌లోని ఏరియా దవాఖానలో మృతి చెందింది. ఆమె మృతిపై పూర్తిస్థాయి విచారణ చేయాలని డీఎంహెచ్‌వో కళావతీబాయ్ ఆదేశించగా శనివారం డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష విచారణ చేసి వివరాలు సేకరించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలకు సరైన పోషకాహారం, టీకాలను క్రమం తప్పకుండా అందించాలన్నారు.

రైల్వే స్టేషన్‌లో వృద్ధుడి మృతి

కేసముద్రం, జూన్ 1: మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ శనివారం తెలిపారు. రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై ఓ వృద్ధుడు పడిపోయి ఉండగా స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే వృద్ధుడు మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. మృతుడు తెల్ల చొక్క ధరించి ఉన్నాడని, సుమారు 55 సంవత్సరాలు కలిగి ఉంటాడని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724

WANTED FEMALE TELECALLERS
★Urgent Requirement for ICICI, HDFC Bank Personal Loans Fresher Female Tele-Callers, Vacancies: 40, Sal+Inc. etc.., Job Location: HNK, Cont: 8886188690.
NTW-5697

HEALTH CARE
★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11654

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలి

- నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకోవాలి
- ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగన్న

నర్సింహులపేట: డీటీకి వినతిపత్రం ఇస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు, పెద్దవంగర : ఎరువుల షాపులో తనిఖీ చేస్తున్న అధికారులు

నర్సింహులపేట, జూన్ 1: వానకాలం ప్రారంభమవుతున్న తరుణంలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సంజీవకు వినతిపత్రం అందించి అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయడంలో విఫలమైందన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల కంపెనీలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర పంటల బీమా అమలు చేసి నష్టపోయిన రైతులను అందుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు చిర్ర యాకన్న, పీడీఎస్‌యూ నాయకుడు మనోజ్, యాకసాయిలు, సర్వన్, కొమురయ్య, పరమేశ్వర్, రమేశ్ ఉన్నారు.

పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

పెద్దవంగర : నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే చట్టపరమైన కఠిన చర్యలతోపాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తహసీల్దార్ మహేందర్, ఇన్‌చార్జి ఏవో కుమార్‌యాదవ్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎరువుల షాపుల్లో తనిఖీలు చేసి మాట్లాడారు. రైతులకు ఎరువులు, విత్తనాలకు సంబంధించిన రశీదులు తప్పక అందజేయాలని, రైతులు సైతం ప్రతి కొనుగోలుపై రశీదులు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడినట్లు అనుమానం వచ్చినా అధికారులను సంప్రదించాలని, అధైర్యపడొద్దన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే విత్తనాలు నాటాలని సూచించారు. ఎస్సై మహేశ్, ఏఈవోలు యశస్వినీ, ప్రవళిక పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

డోర్నకల్: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏవో మురళీమోహన్, ఎస్సై తిరుపతి, తహసీల్దార్ కృష్ణవేణి హెచ్చరించారు. శనివారం డోర్నకల్‌లో విత్తన దుకాణాల్లో వారు విస్తృత తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, బిల్లులు ఇవ్వాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యార్టు కింద కేసు నమోదు చేసి లైసన్స్ రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రామ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

గూడూరు: మండలంలోని ఎరువులు, విత్తన దుకాణాల్లో వ్యవసాయ, పోలీసు అధికారులు శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. వ్యవసాయ సహాయ సంచాలకుడు లక్ష్మీనారాయణ, సీఐ బాబురావు సిబ్బందితో కలిసి స్టాక్ రిజిస్టర్‌లు, స్టాక్, ఇన్వాయిస్‌లు, రశీదు బుక్కులు, ధరల పట్టికలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ నియమాలను అనుసరించి నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, ధరల పట్టికలను ఖచ్చితంగా ఏర్పాటు చేసి రైతులకు రశీదులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నగేశ్, ఏవో రాకేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్స్‌దారుల వద్దనే కొనుగోలు చేయాలి

కొత్తగూడ: లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారి ఉదయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తన దుకాణాదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తన విక్రయదారులు తప్పనిసరిగా వ్యవసాయాధికారులతో జారీ చేసిన లైసెన్స్ కలిగి ఉండాలని, లైసెన్స్ షాపులో ప్రదర్శించాలన్నారు. వ్యవసాయశాఖ అనుమతి పొందిన విత్తనాలే రైతులకు అమ్మాలని, కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా విత్తనాల బ్యాచ్ నంబర్లు వేసి రశీద్‌లను అందించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయాధికారులు, విత్తన షాపు యాజమానులు పాల్గొన్నారు.

డోర్నకల్: షాపులో తనిఖీ చేస్తున్న అధికారులు

గూడూరు: తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

మహబూబాబాద్ రూరల్: కొండగట్టుకు వెళ్తున్న మాలధారులు

చిన్నగూడూరు: లాక్యాతండాలో పూజలు చేస్తున్న గిరిజనులు

ఘనంగా హనుమాన్ జయంతి

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, శోభాయాత్ర
- భక్తులకు అన్నదానం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: హనుమాన్ జయంతి వేడుకలను శనివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. వేకువజామునే భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ మాలధారులు దీక్షను విరమించేందుకు వెళ్తున్న క్రమంలో ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు పయనమయ్యారు. పలు ఆలయాల్లో మల్లెపూలు, తమలపాకులు, ఎర్రగన్నేరు, కనకాంబరాలు, చామంతి, సింధూరంతో అభిషేకం చేసి, ఆంజనేయ సహస్రనామార్చనలతో పాటు అత్యంత ఘనంగా మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులకు అన్నదానం చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని పాతబజార్ హనుమాన్ కాలనీలో మారుతి కుటీరం బొమ్మే శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో 100 మంది మాలధారులు కొండగట్టుకు బయల్దేరారు. కేసముద్రం మండలం కల్వల గ్రామంలో అనుమాన్ విగ్రహానికి శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులు, జల బిందెలతో స్వాగతం పలికారు. బయ్యారంలోని కోదండరామస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా, అన్నదానం నిర్వహించారు. పురవీధుల్లో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. తొర్రూరు పాలకేంద్రం వద్ద నిర్వహించిన పూజ, మహాఅన్నదాన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పాల్గొన్నారు. పాటిమీద అభయాంజనేయస్వామి ఆలయంలో రేణికుంట్ల శివశర్మ మంత్రోచ్చరణతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. భక్తులకు అన్నదానం చేశారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారంలో అభయాంజనేయ స్వామి ఆయల కమిటీ చైర్మన్ గండు రమేశ్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. నెల్లికుదురులోని అభయాంజనేయస్వామి ఆలయంలో అర్చకుడు చంద్రప్రకాశ్ ప్రత్యేక పూజలు చేశారు.

కేసముద్రం : శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ఇనుగుర్తి: ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

నర్సింహులపేట : పూజలు చేస్తున్న భక్తులు

తొర్రూరు: హనుమాన్ విగ్రహానికి అభిషేకం చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

అమరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అమరులకు కొవ్వొత్తులతో నివాళి

పెద్దవంగర, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్పరగూడెంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు శనివారం తెలంగాణ అమరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ముందుగా ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పోరాట స్ఫూర్తితో, అమరుల త్యాగాల ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు దుంపల సమ్మయ్య, మేకల శ్రీనివాస్, షర్ఫొద్దీన్, రఘు, సోమయ్య, వేణు సాగర్, రమేశ్, వెంకన్న, రాజు, మహేందర్, సతీశ్ పాల్గొన్నారు.

జడ మల్లయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

గార్ల, జూన్ 1: కామ్రేడ్ జడ మల్లయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం గోపాలపురం గ్రామంలో మల్లయ్య వర్ధంతి సభ నిర్వహించారు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శంకర్, గణేశ్, సక్రు, కొండల్‌రావు, జడ శ్రీను పాల్గొన్నారు.

తొర్రూరు: విత్తనాల స్టాక్ వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

విత్తనాల కొరత ఉండొద్దు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- ఫర్టిలైజర్ షాపుల్లో ఆకస్మిక తనిఖీలు

తొర్రూరు, జూన్ 1: వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఏ రకమైన విత్తనాల కొరత ఉండకుండా విక్రయదారులు రైతులకు సహకరించాలని, డీలర్ల నుంచి ముందస్తుగా విత్తన ప్యాకెట్లు తెప్పించుకొని అందుబాటులో ఉంచుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం తొర్రూరు మున్సిపల్ కేంద్రంలోని పద్మావతి విత్తన, ఎరువుల షాపును ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్తి, మిరప, వరి పంటల నాణ్యమైన విత్తనాలను నిర్ధిష్ట ధరలకే విక్రయించాలన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్ నర్మాటి గజానంద్, నాయకులు ఉన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం..

పెద్దవంగర : రైతులు అధైర్య పడొద్దని.. అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎరువులు, విత్తన విక్రయ కేంద్రాన్ని నాయకులతో కలిసి తనిఖీ చేసి మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని షాపు నిర్వాహకులకు సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే షాపులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేశ్, నాయకులు మురళి, శ్యాం, శ్రీనివాస్, సతీశ్, వేణు, రవీందర్‌రెడ్డి, జగదీశ్, లింగమూర్తి, వెంకన్న, మహేశ్, వినోద్, సంపత్, పంతులునాయక్, ఉపేందర్ పాల్గొన్నారు.

అంధకారంలో శివారు కాలనీలు

రాత్రివేళల్లో కరెంట్ కోత..పట్టించుకోని అధికారులు

మహబూబాబాద్ రూరల్, జూన్ 1: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీలు కరెంట్ లేక అంధకారం నెలకొంటోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పట్టణంలోని ధర్మన్న కాలనీ, సిగ్నల్ కాలనీ, మిల్ట్రీ కాలనీ, ఫాతిమా స్కూల్ ఏరియాలో శుక్రవారం రాత్రి 1:30 నుంచి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేశారని పేర్కొన్నారు. సుమారుగా 3 గంటల పాటు కరెంట్ లేక తీవ్ర అవస్థలు పడినట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ విషయంపై పలు మార్లు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, అసలే వేసవి కాలం కావడంతో ఉక్కపోతతో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. మూడు నెలలుగా చిన్న చిన్న సమస్యలకు సైతం కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నారని, విద్యుత్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే శివారు కాలనీల్లో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

కరెంట్ లేకపోవడంతో చీకట్లో మిల్ట్రీ కాలనీ

మోపెడ్ రిక్షా..

గూడూరు, జూన్ 1: మండల కేంద్రంలోని చంద్రుగూడేనికి చెందిన యాకూబ్ 25ఏళ్లకు పైగా రిక్షాను తొక్కుతూ జీవనం సాగిస్తున్నాడు. అతడి కష్టాన్ని చూసిన మెకానిక్ అహ్మద్, వెల్డింగ్ పని చేసే గడీల నరేశ్ కలిసి పాత మోపడ్ తీసుకొచ్చి దాని వెనుక టైర్‌ను రిక్షాకు అమర్చారు. దీంతో యాకూబ్ సులభంగా తన మోపడ్ రిక్షాను తొక్కకుండానే మోటర్ సహాయంతో వెళ్తున్నది. ఒకేసారి 3 క్వింటాళ్ల వరకు బరువును తన వాహనంలో వేసుకొని పనులు చేసుకుంటున్నాడు. ఈ వాహనానికి 28వేల రూపాయలు ఖర్చు వచ్చిందని యాకూబ్ తెలిపాడు.

మోపడ్ రిక్షాను నడుపుతున్న యాకూబ్

పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి

వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్

గార్ల, జూన్ 1: మండలంలోని రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలని, అప్పటి వరకు ఉద్యమం చేస్తామని సీపీఐ సభ్యులు, వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాంపురం గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా హైవల్ బ్రిడ్జి నిర్మాణం కలగానే ఉందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, పనులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాకాల ఏటి వద్ద వర్షాకాలంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొన్నారు. జంపాల వెంకన్న, రాగం రమేశ్, కృష్ణమూర్తి, వీరన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నర్సింహులపేట : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, జూన్ 1: మండలంలోని బొజ్జన్నపేట గ్రామ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు చింతమల్ల యాకయ్య తల్లి వెంకటమ్మ (50) ఇటీవల మృతి చెందగా, శనివారం మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీ అనిల్, మాజీ సర్పంచ్ రజిత, శ్రీనివాస్‌రెడ్డి, సత్తయ్య, వెంకన్న, నరేశ్ ఉన్నారు.

ఉగ్గంపల్లిలో రెడ్యా పరామర్శ

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి శివారు దుమ్దాతండాకు చెందిన ఆంగోత్ సామ్య అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. సామ్య మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మైనార్టీ జిల్లా నాయకులు ఆయూబ్‌పాషా, వెంకన్న, బీకోజి, యాకి, చందూలాల్, బిచ్చా ఉన్నారు.

బైక్‌లు ఢీకొని ఇద్దరికి గాయాలు

కేసముద్రం, జూన్ 1: మండల కేంద్రంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఎన్టీఆర్ నగర్ వద్ద శనివారం రెండు బైక్‌లు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన శ్రీకాంత్ బైక్‌పై పొట్టి శ్రీరాములు సెంటర్ నుంచి ఇంటికి వెళ్తున్నాడు. కాట్రపల్లి శివారు శివశంకర్‌నగర్‌కు చెందిన సిద్ధు బైక్‌పై వెళ్తుండగా ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలవడంతో చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

'బడిబాట'లో ఎంపీడీవోలు, హెచ్ఎంలు

తొర్రూరు, జూన్ 1: ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామాల్లోని అమ్మ ఆదర్శ కమిటీలు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సిలార్ సాహెబ్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల వయసు పైబడిన, బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. పాఠశాలల ప్రారంభం రోజే యూనిఫాం, పాఠ్యపుస్తకాలు అందించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సంక్షమంలో పంపిణీ చేయాలన్నారు. మండలంలోని 28 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా రూ.90లక్షల విలువైన పనులు చేపట్టగా, మరో ఐదు రోజుల్లో 90 శాతానికి పైబడి అన్ని పాఠశాలల్లో పనులు పూర్తి దశకు చేరుకుంటాయని, పనుల పరిస్థితులపై సమీక్ష చేశారు. సమావేశంలో మండల విద్యాశాఖ నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య, హెచ్ఎంలు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

నర్సింహులపేట: బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో శ్రీను సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బడిబాట సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశం లో మండల నోడల్ హెచ్ఎం రామ్మోహన్‌రావు, ఎంపీవో సోంలాల్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

చిన్నగూడూరు: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీడీవో రామారావు, హెచ్ఎం రవికుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్‌లో బడిబాటపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో వారు మాట్లాడారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. మండలంలో నాలుగు పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైనట్లు తెలిపారు. సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రవీన్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత, ఎంపీవో యాకయ్య, జీపీ కార